19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 29 మార్చి 2025 పేజీలు : 8

## సమత ...ఆత్మీయత..

◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**చురకలు విలేకరి, రాయికల్, మార్చి 28 :** ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో పాటు హిందువులు సైతం పాల్గొని మత సామరస్యానికి అతీతంగా రంజాన్ మాసం నెల సమత ...ఆత్మీయత కనిపిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని షాది ఖానా ముస్లిం కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం మత పెద్దలకు పండ్లు అందించి ఇఫ్తార్ విందును ప్రారంభించారు. ఇఫ్తార్ విందుతో సోదర భావం పెంపొందిస్తుందని అన్నారు. అల్లా దయతో అందరూ



సుఖశాంతులతో,సహోదర భావంతో మెలగాలని ఆకాక్షించారు.అల్లా కృప అన్ని వర్గాల ప్రజలపై 2లో

## అందరి సహకారంతోనే బ్రహ్మోత్సవాలు జయప్రదం

◆ ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్



**రామ కిష్టయ్య సంగన భట్ల**

ధర్మపురి క్షేత్రంలో ఇటీవల నిర్వహించిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు అందరి సహకారం తోనే జయప్రదం అయినాయని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అన్నారు. ఇందుకు సహకరించిన అన్నదాన దాతలు, పాత్రికేయ మిత్రులకు, వివిధ శాఖల అధికారులకు, ఆలయ అర్చకులకు, ఉద్యోగులకు ధర్మపురి పట్టణంలోని స్థానిక ఓల్డ్ టీటీడీ లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా విప్ లక్ష్మణ్ కుమార్ ను దేవస్థాన ఈఓ శ్రీనివాస్, చైర్మన్ రవీందర్, కమిటీ సభ్యులు, కలిసి సన్మానించి జ్ఞాపికలను, స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి అభినందనలు తెలియజేశారు. బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి సేవను మోసిన బోయలకు 25 వేల రూపాయలను, దివిటీ మోసే నాయి బ్రాహ్మణులకు 5 వేల రూపాయలను వ్యక్తిగతంగా విప్ లక్ష్మణ్ కుమార్ అందజేసారు.ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఇలాంటి ఇబ్బందులు లేకుండా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నామని, ఈ సందర్భంగా వారికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, బ్రహ్మోత్సవాల్లో అన్ని శాఖల అధికారులు ఎంతో సమన్వయంతో పనిచేయడం జరిగిందని, ఎక్కడ ఎటువంటి చిన్న ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని, తాను అసెంబ్లీలో ఉన్నప్పటికీ ఎప్పటికప్పుడు ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు, స్థానిక నాయకులతో మాట్లాడుతూ సమాచారం తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆలయ అర్చకులు, అధికారుల సలహాల మేరకు ఎన్నడూ లేని విధంగా మొదటి సారిగా స్వామి వారి కళ్యాణాన్ని దేవాలయంలో కాకుండా బయట నిర్వహించడం జరిగిందనీ, దానికి భక్తులు, ప్రజల నుండి చాలా మంచి స్పందన రావడం జరిగిందని, స్వామి వారికి నిర్వహించే పూజాది కార్యక్రమాలు సమయానుకూలంగా జరగాలని, ఎవరి కోసమో స్వామి వారి పూజాది కార్యక్రమాలు ఆలస్యం చేయరాదని, భగవంతుడి ముందు అందరూ సమానమే అని, తను అధికారంలో ఉన్నన్నీ రోజులు 2లో

## స్నేహపూరితమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

◆హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి



**చురకలు విలేఖరి,హుజురాబాద్, మార్చి, 28 :** భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వం అని,దేశంలోని విభిన్న కులాలు,మతాలవారు రాబోయే పండుగలు అన్ని కులమతాలకు అతీతంగా స్నేహపూర్వకమైన వాతావరణంలో జరుపుకోవాలని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తెలిపారు, ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు రాబోయే ఉగాది,రంజాన్, శ్రీరామనవమి పండుగలు ప్రజలందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని అన్నారు,హుజురాబాద్ డివిజన్ లో ప్రజలందరూ పండుగలను కులమతాల అతీతంగా కలిసిమెలిసి జరుపుకొని అందరికీ ఆదర్శంగా నిల్వాలన్నారు,గతంలో మాదిరిగానే కులమతాలతో సంబంధం లేకుండా పండుగలు జరుపుకోవాలని, పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు,ప్రజలందరికీ పోలీసులు సహకారాలు అందిస్తూ మద్దతుగా ఉంటారని తెలిపారు.అనంతరం హుజురాబాద్ 2లో

## లక్ష్యాలకు అనుగుణంగా చదవాలి

◆అల్ఫోర్స్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 28 :** విద్యార్థులు విద్యలో రాణించడానికి తగిన ప్రోత్సాహకాలు అందించి వారిని అగ్రగామిగా నిలిపే బాధ్యతను తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో పాటు నిర్వర్తించి సమాజాభివృద్ధికి చేయుతనివ్వాలని జగిత్యాల డిఎస్పి డి.రఘుచందర్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డిలు అన్నారు. జగిత్యాలలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో ఎలిగెన్స్ పేరుతో నిర్వహించిన అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా చదువుల తల్లి జ్ఞాన సరస్వతి మాత విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను అట్టహాసంగా ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు విధేయత, ఆప్యాయత, ప్రేమ అనురాగాలను పెంపొందించుకోవాలని, పాఠశాలలో క్రమశిక్షణతో పాటిస్తూ విద్యను నేర్చుకోవాలని సూచిస్తూ ఉపాధ్యాయులు బోధించిన విధానాలను క్రమం తప్పకుండా పాటించినట్లయితే తప్పని సరిగా విజేతలుగా మారతారన్నారు. తల్లిదండ్రులు సైతం విద్యార్థులతో ఆప్యాయతతో మెదలుతూ వారిలో దాగివున్న ప్రతిభను ఉపాధ్యాయులతో కలిసి వెలికితీయడానికి కృషి చేయాలన్నారు. నేడు ప్రపంచంలో అనేక సాంకేతిక మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఈ మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తయారు చేసి సమాజాభివృద్ధికి చేయూత అందించే విధంగా ప్రోత్సాహం అందించాలని తెలిపారు. అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో 2లో

## అర్ధరాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

◆అర్ధరాత్రి సమయంలో జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ






**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 28 :** శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్, పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పెట్రోలింగ్ నిర్వహిస్తు న్నట్లు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల మెట్ పల్లి ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావంను పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యమని, రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించ వచ్చున్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు, దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతం ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.

## క్రీడాకారిణిని అభినందించిన ప్రభుత్వ విప్



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 28 :** ధర్మపురి మండలం నక్కలపేట గ్రామానికి చెందిన భూక్య శ్రావణి పవర్ లిఫ్టింగ్ 52 కేజీల విభాగంలో జాతీయ స్థాయిలో ఎంపికైంది. శుక్రవారం శ్రావణిని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శాలువాతో సన్మానించి అభినందించారు. ప్రభుత్వ పరంగా ఎటువంటి అవసరం ఉన్న సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు పరీక్ష నిర్వహించిన రేండ్ల శారద కుమారస్వామి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 28 :** ప్రతీ మహిళా స్వయం ఉపాధితో ఆర్థిక అభివృద్ధి చెందాలని వారి ఆర్థిక అభివృద్ధికి అండగా నిలబడుతామని రేండ్ల శారద కుమారస్వామి తెలిపారు.శుక్రవారం ఆర్ ఎస్ కె ఆపన్నహస్తం ద్వారా నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ రెండవ రోజు పరీక్ష నిర్వహించారు.రేండ్ల శారద కుమారస్వామి దంపతులు తమ స్వంత ఖర్చులతో మహిళలకు కుట్టు శిక్షణ సర్టిఫికెట్ల కొరకు ఎన్ ఎ సి ఆధ్వర్యంలో పరీక్ష నిర్వహించారు. ఆర్ ఎస్ కె ఆపన్నహస్తం ద్వారా మొత్తం 300 మందికి శిక్షణ నిర్వహించగా గురువారం మరియు శుక్రవారం రెండవ బ్యాచ్ 30 మందికి పరీక్ష నిర్వహించారు. అనంతరం వీరికి సర్టిఫికెట్స్ ను ప్రదానం చేయడం జరుగుతుందన్నారు.

## అందరి సహకారంతోనే బ్రహ్మోత్సవాలు జయప్రదం

**మొదటి పేజీ తరువాయి...**స్వామి వారికి సంబంధించి పూజాది కార్యక్రమాలు సమయానుకూలంగా జరిగిందే విధంగా చూడాలని ఆలయ ఈవో కు సూచిస్తున్నామని తెలిపారు. నిన్న డిల్లీల్లో ఏ ఐ సి సి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,అధ్యక్షతన రాహుల్ గాంధీ సమక్షంలో జరిగిన డిసిసి అధ్యక్షుల అధ్యక్షతన తమకు మాట్లాడే అవకాశం లభించడం చాలా సంతోషం కలిగించిన విషయమని, అది లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆశీస్సుల వల్లనే అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, అర్చకులు, కమిటీ సభ్యులు పార్టీ నాయకులుకార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సమత ...ఆత్మీయత..

**మొదటి పేజీ తరువాయి...**ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూం, ఎంపీడీవో చిరంజీవి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ మోర హన్మాండ్లు, సింగల్ విండో ఛైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు రవీందర్ రావు,పడిగేల రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, మున్ను, ఇంతియాజ్, సొహెల్,బాబా,మూఖీమ్, షాకీర్,మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూరితమైన వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**ఎసిపి శ్రీనివాస్ జి కు మరియు హుజరాబాద్ సిఐ తిరుమల్ గౌడ్ కు జామే మజీద్ ఈద్గా అండ్ కబరస్థాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఏక్ మినార్ అధ్యక్షుడు జలాలుద్దీన్ అక్బర్,మక్కా మసీద్ అధ్యక్షుడు సయ్యద్ అజీమ్,మస్జిద్-ఎ-బషీర్ అధ్యక్షుడు ఫయాజ్, మస్జిద్-ఎ-కౌసర్ అధ్యక్షుడు ఇస్మాయిల్, జమాతే ఉలేమా అధ్యక్షుడు మిర్జా ఇమ్రాన్ బేగ్ మరియు ముస్లిం నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామ రక్షా

**-జిల్లా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో బిఆర్ఎస్ పాత్ర కీలకం**

**-పార్టీ మారిన ఎమ్మెల్యే ఎక్కడ కనిపించలేదు... మాట్లాడలేదు**

**మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు ఉద్యమిస్తాం**

**-మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 28 :** బిఆర్ఎస్ పార్టీయే తెలంగాణకు శ్రీరామ రక్ష అని మాజీ జడ్పీ ఛైర్ పర్సన్ దావ వసంత సురేష్ అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రజా గొంతుకగా, ప్రజల పక్షాన సభలో ప్రభుత్వాన్ని నిలాదీశారన్నారు. పోరాట పటిమ కలిగిన పార్టీ బీఆరెస్ కాబట్టే అధికారం ఉన్న లేకున్నా ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని గుర్తు చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఓ వైపు కేటీఆర్, హరీష్ లు ప్రభుత్వ వైఫల్యాలపై ప్రశ్నలతో ముచ్చమాటలు పట్టిస్తే, మండలిలో బీఆరెస్ ప్రజాప్రతినిధులు కవితక్క ఆధ్వర్యంలో వినూత్న రీతిలో హామీలపై ప్రదర్శనలు చేస్తూనే, హామీల అమలుపై ప్రశ్నించి ప్రభుత్వం ను ఉక్కిరిబిక్కిరి చేశారన్నారు. అధికార పక్షం, ప్రతి పక్షం అంటే ఏంటో, అది ఎలా ఉండాలో ఎం పని చెయ్యాలో చేసి చూపిస్తున్న ఘనత బీఆరెస్ పార్టీదేన్నారు .నీళ్లు లేక ఎండిన పొలాలు, అకాల వర్షాలతో నష్టపోయినా పంటలు, ప్రకటించిన గ్యారంటీలు, ఇచ్చిన హామీల అమలుల అంశంలో వినూత్న రీతిలో నిరసనలు తెలియజేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వంను నీలదీయడం తో పాటు, పసుపు, మిర్చి పంటలకు మద్దతు ధర, నష్టపోయినా రైతులకు రూ. 25 వేలు, మహిళలలకు ఇస్తామన్నా మహాలక్ష్మి పథకం, స్కూటీ ఏమయ్యాయని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ హయాంలో అమలు చేసినవే తప్ప, కొత్త పథకాలు ప్రారంభించదని నిండు సభలో ఒప్పుకున్నారన్నారు. కాళేశ్వరం పై అబద్దాలు ప్రచారం చేస్తున్నారని, పెండింగ్ రియాంబర్స్మెంట్ విషయం లో కూడా బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రశ్నించిన విషయాన్నీ గుర్తు చేశారు. బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి పార్టీ మారిన ఎమ్మెల్యే అసెంబ్లీలో ఎక్కడ కనిపించ లేదని ఆఖరికి ఆయన మాట కూడా వినిపించిన దాఖలాలు లేవన్నారు. గ్రోక్ సంస్థ సర్వేలో మాజీ సీఎం కేసీఆర్ కు ఉత్తమ సీఎంగా పేరు రావడం శుభపరిణామన్నారు. జగిత్యాల జిల్లాలో సమస్యలపై ఎమ్మెల్సీ లు కవిత, ఎల్. రమణలు బీర్పూర్ మండలంలోని రోళ్ళవాగు ప్రాజెక్టుకు షటర్ లు బిగించాలని, కొండగట్టు అంజన్న అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనందరావు, ఉపాధ్యక్షుడు వొళ్లెం మల్లేశం, రైతు సమన్వయ సమితి బాధ్యులు అల్లాల దామోదర్ రావు, వెంకటేశ్వర్ రావు, నాయకులు రిజ్వాన్, గంగిపెల్లి వేణు,గాజుల శ్రీనివాస్,గంగిపెల్లి శేఖర్,కోటగిరి మోహన్, అంజుమ్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలకు అనుగుణంగా చదవాలి

**మొదటి పేజీ తరువాయి...**అమలు పరుస్తున్న వివిధ విద్యా విధానాలు మరియు ప్రోత్సాహకాలు అందించే ప్రక్రియ చాలా విశిష్టమైనదని, ఇతర విద్యా సంస్థలకు చాలా ఆదర్శనీయమని డా.వి. నరేందర్ రెడ్డి గారిని ప్రత్యేకంగా అభినందించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధికై అల్ఫోర్స్ ఎనలేని కృషి చేస్తున్నదని, పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రోత్సాహకాలను అందించడంతో పాటు చదువు కావలసిన వనరులను అంతర్జాతీయ ప్రమాణాలు పాటిస్తూ అందజేస్తూ విజేతలుగా తీర్చిదిద్దుతు న్నామని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు .విద్యార్థులందరూ లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ఆన్లైన్ ఆప్స్ కు దూరంగా ఉండి చదువు పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహించి విజేతలుగా ఉండి తల్లిదండ్రులకు బాసటగా నిలవాలన్నారు .కార్యక్రమంలో భాగంగా అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థు లకు బహుమతులు ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా లింగార్చన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి,జగిత్యాల, మార్చి 28 :**

ఈరోజు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు అనుబంధ దేవాలయం అయిన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవ స్థానములో మాసశివరాత్రి పర్వదినాన్ని పురస్కరిం చుకుని రుద్ర నమకం చమకం, మన్య సూక్తం , లక్ష్మీ సూక్తం పురుష సూక్తం తో మహా లింగార్చన" కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడింది. తదనంతరం హారతి మంత్రపుష్పం తీర్థం ప్రసాదం వితరణ చేయటం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ జక్కు రవీందర్ గారు ధర్మకర్తలు స్థంభంకాడి గణేష్ , ఒజ్జల సౌజన్య ,సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , స్థానిక వేదపండితులు పణతుల వెంకటరమణ శర్మ , మధు శంకర్ శర్మ ,పెంద్యాల చంద్రశేఖర శర్మ , కాసర్ల వంశీ , పెంద్యాల రాజేష్ శర్మ , కొరిడె శంకర్ శర్మ,అర్చకులు విశ్వనాథ శర్మ బొజ్జ సంపత్ కుమార్ ,రాజగోపాల్ శర్మ సాయికుమార్ మరియు సిబ్బంది అర్చకులు భక్తులు పాల్గొన్నారు.

**-కార్యనిర్వహణాధికారి**

## నేడు మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

**-పలు అభివృద్ధి పనులకు భూమి పూజ**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 28 :** తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గం లో శనివారం పర్యటించనున్నట్లు మంత్రి క్యాంప్ కార్యాలయ వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న తాసిల్దార్ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ అలాగే రామగిరిలో 65 లక్షలతో నిర్మించనున్న నూతన తహసిల్దార్ కార్యాలయ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహించనున్నారు.మంథని లోని ఆర్డీఓ కార్యాలయం వద్ద డీఎంఎఫ్టి నిధుల నుండి 4.5 కోట్లతో నూతనంగా ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ కార్యాలయా సముదాయం అన్ని ప్రభుత్వ కార్యాలయం ఒకే ఆవరణలో నిర్మించడానికి మంత్రి శంకుస్థాపన చేయనున్నారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో రేనోవేషన్ కోసం 30 లక్షల నిధులు సంబంధించి పనులు, ముత్తారం కస్తూర్బ పాఠశాల పనుల కోసం 35లక్షలతో, ముత్తారం మోడల్ స్కూల్ పనుల కోసం 80 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.



# "అడ్లూరి"కి మంత్రి పదవి ఇవ్వాలి



**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి**
**-మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభారాణి**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల ,మార్చ్ 28 :** రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టానాన్ని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి లు కోరారు.రెండు దశబ్దలుగా ధర్మపురి నియోజకవర్గం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తునే కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు లక్ష్మణ్ కుమార్ పాటుపడుతున్నారని తెలిపారు.శు క్రవారం శోభారాణి, కిషన్ రెడ్డిలు జగిత్యాలలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సిల్లో అతిపెద్ద జనాభా కలిగిన సామాజిక వర్గానికి చెందిన "అడ్లురి"కి కాంగ్రెస్ ప్రభుత్వ కేబినెట్ లో బెర్త్ కల్పించాలన్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ గా పనిచేసిన అనుభవం లక్ష్మణ్ కుమార్ కు ఉందని తెలిపారు.ఎన్నో పోరాటాలు చేసి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ధర్మపురి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో 2023 ఎన్నికల్లో లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొంది నిత్యం ప్రజల్లో ఉంటూ,అభివృద్ధి, సంక్షేమనికి ప్రాధాన్యత ఇస్తూ కష్టించి పని చేస్తున్న నాయకునికి మంత్రి పదవి ఇచ్చి గౌరవించాలని కాంగ్రెస్ అధిష్టానం, సీఎంకు శోభారాణి, కిషన్ రెడ్డీలు విజ్ఞప్తి చేశారు.

# కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవర్ణ బిల్లును ఉపసంహరించుకోవాలి

**-కోరుట్లలో నమాజ్ అనంతరం నల్ల బ్యాడ్జీలతో ముస్లిం సోదరుల నిరసన**



**చురకలు ప్రతినిధి, కోరుట్ల మార్చ్,28 :** కోరుట్ల పట్టణం లోని అన్ని మస్జిద్లలో శుక్రవారం జుమా నమాజ్ అనంతరం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్, జామ్యాతుల్ ఉలేమాయే హింద్ ఆధ్వర్యంలో శాంతియుతంగా నల్ల బ్యాడ్జీలు తమ భుజాలకు పెట్టుకొని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ పేరిట కేంద్ర ప్రభుత్వం ముస్లింల హక్కులను కాలరాస్తోందని ఆస్తుల స్వాధీనం కుట్రకు తెరలేపిందని,దేశంలో 32 వక్ఫ్ బోర్డుల్లో ఏ ఒక్క దానికైనా కేంద్రం నయా పైసా నిధులు ఇచ్చిన దాఖలా లేదు అని ,ముస్లింలను ఓట్ల యంత్రంగా ఉపయోగించుకునే పార్టీలు ఇప్పుడెందుకు మౌనం వహిస్తున్నాయి' అని జగిత్యాల జిల్లా జామియా తుల్ ఉలేమా ఏ హింద్ అధ్యక్షులు మౌలానా మజార్ ఖాస్మీ ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ ప్రొటెక్షన్ బోర్డు సవరణ బిల్లు వెంటనే ఉపసంహరించుకోవాలని ముస్లిం మైనారిటీ సోదరులు డిమాండ్ చేస్తున్నారని. ముస్లిం సోదరులు కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని మండల గ్రామాలలో మస్జిద్ లలో జుమ్మా నమాజ్ అనంతరం నల్ల రిబ్బన్ ధరించి శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన మైనారిటీ నాయకులు, వివిధ మైనార్టీ సంఘాలకు చెందిన అధ్యక్షులు, మస్జిద్ కమిటీల అధ్యక్షులు కార్యదర్శులు వక్ఫ్ ప్రొటెక్షన్ బోర్డు సవరణ బిల్లు వెంటనే కేంద్ర ప్రభుత్వ ఉపసంహరించుకోవాలని మజీద్ లలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లు సవరణతో ముస్లిం సమాజానికి నష్టం వాటిల్లే అవకాశం ఉందని, దీంతో మస్జీద్ లకు, దర్గాలకు, ముస్లిం సోదరుల ధర్మిక ప్రదేశాలకు, వక్ఫ్ ప్రొటెక్షన్ బోర్డు ఆస్తులకు ,మదర్సలకు,ఖభరస్తాన్ లకు, రక్షణ కరువు అవుతుందన్నారు.ముస్లిం సమాజ మతపరమైన స్వేచ్ఛ బంగం కలుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ప్రొటెక్షన్ బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరారు.లేని పక్షణ ఉద్యమాలు చేపడుతామన్నారు... ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు, ఇమామ్ లు,మౌజన్లు, మత గురువులు,మత పెద్దలు, ముస్లిం నాయకులు,యువత తదితరులు పాల్గొన్నారు.

# గుల్లకోట జిపికి బాడీ ఫ్రీజర్ బహుకరణ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 28 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం గుల్లకోట గ్రామానికి చెందిన కీ, శే రాపో లు సాయిదీప్ రావు జ్ఞాపకార్థం వీరి తండ్రిరాపోలు శ్రీనివాసరావు బాడీఫ్రీజర్‌ను కొనుగోలు చేసి పంపించగా ఈయన తల్లిగారు శ్యామలదేవి చేతుల మీదుగా మనవడి జ్ఞాపకార్థం శుక్రవారం గుల్లకోట గ్రామపంచాయతీకి అందజేసిఉదారత చాటు కున్నారు.ఇట్టి బాడీ ఫ్రీజర్ ను ఎండపల్లి తహశీల్దార్ కడార్ల రవికాంత్, స్పెషల్ ఆఫీసర్ ఎడ్ల అనిల్ కుమార్ ఆధ్వర్యం లో గ్రామపంచాయతీస్పెషల్ ఆఫీసర్‌కుఅందజేయగా బాడీఫ్రీజర్‌ను విరాళంగాఅందించిన శ్యామల దేవిని పలువురు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ కడార్ల రవి కాంత్, డిప్యూటీ తహశీల్దార్ ఎడ్లఅనిల్ కుమార్, కారోబార్ రామగిరి వెంకటేష్,మాజీ సర్పం చ్ సింహాచలం జగన్, మాజీ ఉపసర్పంచ్ బిసగొని శ్రీనివాస్, గొల్లపెల్లి మల్లేశం గౌడ్, అమర గొండ సత్యనారాయణగౌడ్,గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపెల్లి సత్యం గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ పొన్నం రాజయ్య,పొన్నం నరేష్, గుండ గంగయ్య,మూల ప్రశాం త్, బైరి రాజేశం, గోనె మల్లేశం, దావుల రాజ్ కుమార్, మేరుగు తిరుపతి,గొల్లపెల్లి శంకరయ్య, గొల్లపెల్లి శ్రీనివాస్, గొల్లపెల్లి రాజు,వేణుమాధవ్, జాగిరి మహేష్, చీకటి శ్రీనివాస్, అమరగొండ శ్రీనివాస్,కడమండ ప్రేమ్ కుమార్, సఫాయిసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, మార్చి 28 :** బీర్పూర్ మండలంలోని గోళ్లవాగు ప్రాజెక్టుకు షెట్టర్ బిగించకపోవడంతో నీరందక నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎల్.రమణ శాసనసమండలిల లో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రోళ్ళవాగు ప్రాజెక్టు 90 శాతం పనులు పూర్తి అయిన కేవలం షెట్టర్ బిగించడంలో ఆలస్యం వహించడం సరికాదని, గత జనవరిలో కాంగ్రెస్ నాయకులు రోళ్లవాగును సందర్శించిన త్వలోనే షెట్టర్ను బిగిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు పంటలను సాగు చేశారని, రోళ్ళవాగు షెట్టర్ బిగించక పోవడంతో రైతులకు సాగునీరు అందకపోవడంతో రైతులు నష్టపోయారని, నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం అందించాలన్నారు. రైతులను ఆదుకోవాలని ఎమ్మెల్సీ ఎల్.రమణ శాసనమండలిలో ప్రభుత్వాన్ని కోరడం పట్ల బీర్పూర్ మండల బిఆర్ఎస్ నాయకులు కోల్ముల రమణ, మెరుగు రాజేశం గౌడ్, సాగి సత్యం, నేరెళ్ల సుమన్ గౌడ్, తేలు రాజు తదితరులు ఎమ్మెల్సీ రమణకు కృతజ్ఞతలు తెలిపారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలి



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,మార్చ్ 28 :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని మెట్ పల్లి మర్కజి ఇంతేజామీ కమిటీ మిల్లతే ఇస్లామీయ మాజీ అధ్యక్షుడు ఖుతుబొద్దీన్ పాషా డిమాండ్ చేశారు. ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు శుక్రవారం నమాజ్ అనంతరం నల్ల రిబ్బన్ ధరించి శాంతియుత నిరసన తెలిపారు. అంతకుముందు బిల్లును వెనక్కి తీసుకునేలా మజీద్ లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వక్ఫ్ సవరణ బిల్లు వల్ల ముస్లిం సమాజానికి, మస్జీద్ లకు, మదరసాలకు, ఖభరస్తాన్ లకు, ముస్లిం సమాజం యొక్క మతపరమైన స్వేచ్ఛకు నష్టం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ప్రవేశ పెట్టిందని ఈ బిల్లు వల్ల ముస్లిం సామాజిక వర్గం తీవ్రంగా నష్టపోతుందని ఈ బిల్లును వెనక్కి తీసుకోకపోతే ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలోమైనారిటీ మండల అధ్యక్షులు మహమ్మద్ యాసీన్,అబ్దుల్ ఇమ్రాన్ మహమ్మద్ అఫ్రోజ్ మరియు మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, మార్చి 28 :** రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలని బీర్పూర్ పిఏసిఎస్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు అన్నారు. శు క్రవారం చైర్మన్ ముప్పాల రాంచంద్రరావు అధ్యక్షతన పిఏసిఎస్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులకు సేవ చేసేందుకు పాలకవర్గాన్ని పొడగించడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతులు రుణాలను సకాలంలో చెల్లించాలని, పిఏసిఎస్లో డిపాజిట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్, ఇఫ్కో సంస్థ ఏరియా మేనేజర్ శ్రీధర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ ఉరడి కొమురెల్లి, చెర్పూరి సుభాష్, రాములు, కృష్ణరావు, రాజం, సతీష్, రవీందర్, లచ్చవ్వ, పోశం,లక్ష్మిరాజు, సీఈవో తిరుపతి, సిబ్బంది మహేస్, రాజు, శ్రీనివాస్, మహేస్, సత్యం, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యను అందిస్తాం



**చురకలు విలేకరి, వెల్గటూర్, మార్చి 28 :** ప్రభుత్వ పాఠశాలలో విలువలతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రాథమిక పాఠశాల పైడిపల్లి ప్రధానోపాధ్యాయులు తులసి ఆగమయ్య అన్నారు. శుక్రవారం పైడిపల్లి పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను కాపాడుకునే బాధ్యత సమాజంలో అందరి పైన ఉందన్నారు. అనంతరం పాఠశాలలో జరిగిన పలు సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులతో కలిసి పాల్గొని విద్యార్థులకు ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్ కుమార్, సునీత, సి ఆర్ పి రజిని, విద్యార్థులు ,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# త్వరలోనే ప్రభుత్వ ఉద్యోగులకు హెల్త్ కార్డులు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 28 :** తెలంగాణ రాష్ట్రంలో నగదు రహిత వైద్యం కోసం ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేస్తుందని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ప్రధాన కార్యదర్శి యాళ్ల అమర్నాథ్ రెడ్డిలు అన్నారు. ప్రభుత్వ పాఠశాల నూతన జగిత్యాలలో పనిచేస్తూ పదవి విరమణ పొందుతున్న కె.సదానంద చారి ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల తర్వాత ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలకు సమావేశం ఏర్పాటు చేసి హెల్త్ కార్డులు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా సదానంద చారి 29 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉపాధ్యాయునిగా వివిధ పాఠశాలల్లో పనిచేసి విద్యార్థుల భవిష్యత్తు కు బంగారు బాటలో వేశారని, వారు సేవే లక్ష్యంగా పాఠశాల అభివృద్ధి కొరకు విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఎనలేని సేవలు చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాపు రెడ్డి, సమన్వయకర్త వేణు గోపాల్, ప్రధానోపాధ్యాయులు లలిత, వెంకటేశ్వరచారి, సత్యరాజు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా పటిష్ట చర్యలు

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 28 :** ప్రస్తుతం పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా జగిత్యాల జిల్లాలో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జగిత్యాల టీజీఎన్పి డిసీఎల్ ఎస్ఈ సాలియా నాయక్ తెలిపారు.శుక్రవారం కథలాపూర్ సెక్షన్ పరిదిలో చింతకుంట సబ్ స్టేషన్ లో రెండు ఫీడర్లకి కలిపి ఉన్న ఒకే బ్రేకర్ స్థానంలో అదనపు నూతన బ్రేకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు ఫీడర్లకు రెండు బ్రేకర్లు చేయడం వల్ల వినియోగ



దారులకు నిరంతర సరఫరా చేయగల మని తెలిపారు. కథలాపూర్ స్థానిక పొలాల్లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట నిర్వహించి రైతులకు కెపాసిటర్ వాడడం వలన వాటి ఉపయోగాలు, విద్యుత్ సమస్యలు ఉంటే లోకల్ సిబ్బందితో మాట్లాడి సమస్యలు పరిష్కరించుకోవాలని, విద్యుత్ భద్రత సూత్రాలు రైతులకు సూచించారు అనంతరం కోరుట్ల టౌన్ 2 సెక్షన్ పరిదిలో నూతన 63కేవీ మరియు ఐలాపూర్ లో 100 కేవి నియంత్రికలను ఛార్జ్ చేసి ఓవర్ లోడు సమస్యని పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మెట్ పల్లి డిఈ గంగారాం, ఏడిఈలు అంజనేయరావు , రఘుపతి , ఏఈలు భూమేశ్వర్, సత్యనారాయణ , నవీన్ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మండల అధ్యక్షునిగా పోలోజు శ్రీనివాస్



**చురకలు విలేకరి, ఎండపల్లి, మార్చి 28 :** జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య సూచనల మేరకు, రాష్ట్ర అధ్యక్షు నీలం వెంకటేశం ఆదేశాల ప్రకారంగా జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా మండలంలోని కొత్తపేట గ్రామానికి చెందిన పోలోజు శ్రీనివాస్ ను నియమిస్తూ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ నియామక ఉత్తర్వులు అందజేశారు. విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పోలోజు శ్రీనివాస్ వివిధ సామాజిక కార్యక్రమాలలో భాగస్వాములైనందున, బీసీలను చైతన్య పరుస్తు,వివిధ బీసీ ఉద్యమాల్లో పాల్గొన్నందుకుగాను పోలోజు శ్రీనివాస్ ను ఎండపల్లి మండల అధ్యక్షునిగా నియమించినట్లు ముసిపట్ల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.ఈ సందర్భంగా పోలోజు శ్రీనివాస్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తన నియమకానికి సహకరించిన ముసిపట్ల లక్ష్మీనారాయణకు కృతజ్ఞతలు తెలిపుతూ, కొండపల్లి మండలంలో ని అన్ని బీసీ కులాలను కలుపుకొని సామాజిక వర్గాన్ని చైతన్యవంతులను తెలియటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుంటాం

**-బిజెపి పార్టీ నాయకురాలు శ్రీమతి శ్రీ చెన్నమనేని దీప , వికాసరావు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 28 :** స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకుంటామనిబిజెపి పార్టీ నాయకురాలు శ్రీమతి శ్రీ చెన్నమనేని దీప,వికాసరావు ప్రకటించారు, ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన జొనకంటి తేజశ్రీ కి శుక్రవారం బిజెపి నాయకు రాలు చెన్నమనేని దీప వికాస్‌రావు ఎల్లారెడ్డిపేట మండలం మహిళా



మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ అధ్యక్షతన సిరిసిల్ల జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ గారి ఆధ్వర్యంలో జోనకంటి తేజశ్రీ కి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ సందర్భంగా చేన్నమనేని దీప వికాస్ రావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించి మహిళలకు ప్రాధాన్యతిస్తూ గౌరవిస్తూ రాజకీయంగా శక్తిగా తయారు చేస్తున్నటువంటి పార్టీ భారతీయ జనతా పార్టీలో కష్టపడ్డ వారికి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా జొన్న కట్టి తేజశ్రీ మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేస్తూ స్థానిక సంస్థల ఎలక్షన్లలో మా మహిళా బలాన్ని చూపిస్తాభన్నారు.ఆమే కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి కి మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతి రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.జిల్లా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళలు ఒక శక్తిగా దేశభక్తిలో ముందుంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నె హరిశ జిల్లా ఉపాధ్యక్షులు మాదవి రజిత జ్యోతి లహరి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు దాసరి పూర్ణిమ గారు మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష, జరిమాన

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 28 :** జగిత్యాల జిల్లా కోడిమ్యాల పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన ఎండీ.అంకుష్ అనే యువకుడు మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వెంటపడి, అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనలో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై 2019 సంవత్సరంలో కోడిమ్యాల పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్ఐ శివకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. కోర్టు కానిస్టేబుల్ సాగర్ సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రామకృష్ణ రావు తమ వాదన వినిపించగా సాక్ష్యులను విచారించిన న్యాయమూర్తి నీలిమ నిందితుడిపై నేరం రుజువు కావడంతో నిందితుడికి 2 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 25,000 రూపాయల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. కేసులో నిందితునికి శిక్ష పడటం పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, సిఎంఎస్ ఎస్ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ సాగర్, సిఎంఎస్ కానిస్టేబుల్ కిరణ్,రాజులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

## సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 28 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ల ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ కార్యాలయంలో ఆ సంఘాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు నిర్వహించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం లో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. శాంతి ,సోదర భావాణ్ణజ్ సూచించే రంజాన్ మాసం విశిష్టతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లంవిజయ్,ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్,కోశాధికారి వెల్ములప్రకాష్ రావు,నాయకులు ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,యాకూబ్ హుస్సేన్,మహమ్మద్ జాఫర్,సీనియర్ సిటీజేన్స్,పెన్షనర్లు పాల్గొన్నారు.

## పేకాటరాయుళ్ల అరెస్టు



**చురకలు ప్రతినిధి, కోరుట్ల, మార్చి 28 :** కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ. 22920 రూపాయలు, ఆరు మొబైల్ ఫోన్లను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

## నిందితునికి 6 నెలల జైలు శిక్ష, జరిమానా

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 28 :** జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మోతే గ్రామానికి చెందిన రైతు అనిల్ 2024 జనవరి 3న పొలం పనుల నిమిత్తం ఉదయం 10 గంటలకు వెళ్లగా పొలం దగ్గర ఎవరో గుర్తుతెలియని వ్యక్తి వ్యవసాయ మోటార్ దొంగిలిస్తున్నట్టు గుర్తించి అక్కడికి వెళ్లి పట్టుకోవడానికి ప్రయత్నించగా నిందితుడు అనిల్ ను గాయపరిచి తప్పించుకునేందుకు ప్రయత్నించగా చుట్టుపక్కల పొలంలో పనిచేస్తున్న వారు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తి వ్యవసాయ మోటర్ దొంగతనానికి ప్రయత్నించడని పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన జగిత్యాల రూరల్ ఎస్ఐ సదకర్ తన సిబ్బందితో కలిసి వ్యవసాయ మోటర్ దొంగలించిన నిందితుడు ఫీరాజ్ గ్రామం ఉత్పల్లి, బోధన్ అనే వ్యక్తిని అరెస్ట్ చేసి కోర్టు లో హాజరు పర్చారు. కోర్టు కానిస్టేబుల్ రామకృష్ణ సాక్షులను ప్రవేశపెట్టగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజని తమ వాదన వినిపించగా నేరం రుజువు కావడంతో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష,100 రూపాయల జరిమానా విధిస్తూ జడ్జి శ్రీనిజ కోహిర్కర్ తీర్పునిచ్చారు.

# శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

**-పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝూ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 28 :** రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ సిహెచ్. చక్రపాణి, ఏఎస్ఐ రవీందర్ రావు -1659, జి. రవీందర్ కుమార్ - 1850, ఏ ఆర్ ఎస్ఐ లు కె. రాజయ్య, అహ్మద్ అలీ బేగ్, హెడ్ కానిస్టేబుల్ ఏ. రమేష్ - 2389 లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సూపరిండెంట్స్ మనోజ్ కుమార్, సంధ్య, ఆర్ఎస్ఐ కు రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రేమించిన పాపానికి.. దారుణ హత్య...



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 28 :** ప్రేమించిన పాపానికి యువకుడు గురువారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. ప్రేమికులుగా పెళ్లిపీటలు ఎక్కాలని కలలు కన్న ఓ యువకుడి ప్రాణం క్షణికావేశానికి బలైంది. పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో ఓ పరువు హత్య చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పూరెల్ల సాయికుమార్ అదే గ్రామానికి చెందిన ఓ యువతితో ప్రేమలో ఉన్నాడు. కానీ, వీరి కులాలు వేరు కావడంతో యువతి తండ్రి ఈ ప్రేమను తీవ్రంగా వ్యతిరేకించాడు. తన హెచ్చరికలను పట్టించుకోకుం డా ప్రేమను కొనసాగించడంతో కోపోద్రిక్తుడైన తండ్రి ఘాతు కానికి ఒడిగట్టాడు. గురువారం రాత్రి పది గంటల ప్రాంతంలో గ్రామంలోని వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద సాయికు మార్ తన స్నేహితు లతో మాట్లాడుతుం డగా యువతి తండ్రి అక్కడికి చేరుకున్నాడు. ఒక్కసారిగా గొడ్డలితో అతనిపై విచక్షణారహితంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన సాయికుమార్‌ను సుల్తానాబా ద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చి చికిత్స అందిస్తుం డగా ప్రాణాలు కోల్పోయాడు. హత్య జరిగిన రోజు సాయి కుమార్ పుట్టినరోజే కావడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ఘటనపై పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఆసుపత్రికి చేరుకుని విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ హత్యతో గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే యువకుని అంత్యక్రియలు శుక్రవారం ఆ గ్రామంలో జరగగా భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు.

## జనవరి 1 వద్దు.... ఉగాది మనకు ముద్దు..

**-భూషిపాక సంతోష్ మహారాజ్**
**-ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 28 :** ఆంగ్ల నూతన సంవత్సరం మానేసి హిందూ సాంప్రదాయం ప్రకారం ఉగాది పండుగను నూతన సంవత్సరంగా జరుపుకుందామని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు భూషిపాక సంతోష్ మహారాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగామాట్లాడుతూ భారతదేశంలో ఒక విష సంస్కృతిని ఇప్పటికి ఉన్నదన్నారు. అది జనవరి 1న నూతన సంవత్సరం అని అందరు కేకులు కోసి అర్థ రాత్రి తాగి తందానాలు ఆడి వారి జీవితలను పాడుచేసుకుంటారు. సనతన హిందూ ధర్మం ప్రకారం హిందువులకు నూతన సంవత్సరం ఉగాది అన్నారు. ఉగాది పండుగ వెనుక శాస్త్రియం ఉంది. ఉగాది పండుగ వచ్చే ముందు ప్రకృతిలో అనేక మార్పులు వస్తాయి. ఉగాది అనగా యుగం ఆరంభం అని అర్థం. ఉగాది ప్రకృతిలో మార్పు తీసుకొచ్చే కొత్త సంవత్సరం ఇక మన ఉగాది పచ్చడి మన ఆరోగ్యనికి సర్వ రోగ నివారిణి కి ఒక గొప్ప ఔషాదం. కావున కేవలం తేది మాత్రం తప్ప ప్రకృతి తో ఎటువంటి సంబంధం లేని జనవరి 1 ని మనమందరం జరుపుకోవడం మానేయాలని కోరారు. విదేశీ సంస్కృతిని విడనాడాలి స్వదేశీ సంస్కృతిని ఆచరించాలని విజ్ఞప్తి చేశారు.

## వక్ఫ్ సవరణ బిల్లు వెనక్కి తీసుకోవాలని
# ముఫ్తి ఘియాస్ నిరసన గళం



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, మార్చి 28 :** అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని శుక్రవారం జుమా నమాజ్ అనంతరం జమియతుల్ ఉలేమా ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ నల్ల రిబ్బన్ ను చేతికి కట్టుకొని నిరసన తెలిపారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ వక్ఫ్ సవరణ బిల్లును తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భూములను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి ఈచట్టం తేవడానికి కొత్త కుట్రలు చేస్తుందన్నారు. చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని, లేనియెడల దేశ వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో యావత్తు ముస్లింలందరూ, వర్గ విభేదాలను పక్కనపెట్టి, అందరూ ఏకతాటిపైకి వచ్చి చైతన్యవంతులై కేంద్ర ప్రభుత్వ వైఖరిని సమిష్టిగా ఎదుర్కోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా భవిష్యత్తులో దేశవ్యాప్తంగా జరిగే ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఆందోళన చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు.

## భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరు

**-జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) మార్చి 28 :** పెద్దపల్లి జిల్లాలో శుక్రవారం జరిగిన భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. భౌతిక రసాయన శాస్త్రం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 11 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 1 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 1 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 2 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. భౌతిక రసాయన శాస్త్రం పరీక్షకు 7393 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7385 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.9% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ఆధునిక వ్యవసాయ పనిముట్లు పంపిణీ చేయాలి

**-మంత్రి తుమ్మలను కోరిన ఎమ్మెల్యే కవ్వంపల్లి**



**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ మార్చి 28 :** రైతులకు మేలు చేకూర్చే విధంగా రాయితీపై ఆధునిక వ్యవసాయ పనిముట్లు విరివిగా మంజూరు చేయాలని మానకొండూర్ శాసనససభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసిన సందర్బంగా రైతాంగ సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. చిన్న, సన్నకారు రైతన్నలకు రాయితీపై వ్యవసాయ పనిముట్లతోపాటు డ్రిప్ పరికరాలు అందించాలని ఎమ్మెల్యే కోరారు. ముఖ్యంగా మానకొండూర్ నియోజకవర్గంలో సాగునీటి సమస్యగల మండలాల్లో బిందు సేద్యాన్ని ప్రోత్సహించేలా పరికరాలు అందిం చాలని కోరారు. అందుబాటులో ఉన్న సాగునీటి వనరుల సద్వినియోగానికి డ్రిప్ ఇరిగేషన్ (బిందు సేద్యం), స్ప్రింక్లర్ ఇరిగేషన్ (తుంపర్ల సేద్యం) మాత్రమే రైతులకు ప్రత్యామ్నాయ మార్గమని, అందుకే వీటిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

## వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మార్చి 28 :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టిన నేపథ్యంలో కరీంనగర్ కార్పొరేషన్ పరిధి 8 వ అలుగునూరు ఎల్.ఎం.డి కాలనీలోని మసీదు ఈ హమీద్ ఉద్దీన్ లో ముస్లింలందరూ సమావేశమై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.. వక్ఫ్ బోర్డు ఆస్తులను లాక్కోవడానికి కేంద్ర ప్రభుత్వం బిల్లును ప్రవేశపెడుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మౌకి పార్ ఫయాజ్ ఉద్దీన్, అఫ్రోజ్, మౌలానా, అజ్మత్ అలీ, హాఫీజ్ ఫహద్ ఉద్దీన్, మౌలానా అబూ తల్హా, సాదిక్, అబ్దుల్ ఇంతియాజ్, నవీద్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

# 'జకాత్' ఆచరణే రంజాన్



పండుగలు మన జీవన ప్రవంతిలో భాగం.ఇవి మన జాతీయతకు, సంస్కృతి వికాసానికీ దోహదం చేస్తాయి.ఏ మతానికి సంబంధించిన పండుగ అయినా సరే..దాని వెనుక ఒక సందేశం దాగి ఉంటుంది.మానావాళికి హితాన్ని బోధించేదే 'పండుగ'.ముస్లిం లు అత్యంత పవిత్రంగా జరుపుకునే 'రంజాన్' సైతం ఇదే హితాన్ని మానవాళికి అందిస్తుంది.చాంద్ర మానాన్ని అనుసరించే ముస్లింల ఇస్లామియా కేలండర్ ప్రకారం.. తొమ్మిదో నెల 'రంజాన్'.దీనికి ప్రధాన కారణం 'ఖురాన్' గ్రంథం ఈ మాసంలో అవిర్భవించడమే! క్రమశిక్షణ, దాతృత్వాల కలయికే 'రంజాన్ మాసం'. ఏప్రిల్ 22న రంజాన్ పర్వదినం సందర్భంగా ఆ విశేషాలేంటో తెలుసుకుందాం..! 'రంజాన్' పేరు వినగానే అందరికీ సేమియా, షీర్ ఖుర్మాలే గుర్తుకొస్తాయి. పట్టణ వాసులకైతే దీంతోపాటు 'హలీమ్' 'హరీస్'లాంటి వంటకాలూ నోరూరిస్తాయి. ఈ పండుగను ముస్లిములు ఇంత ఆనందోత్సాహాల మధ్య జరుపుకోడానికి కారణం, ఇది ఒక్కరోజు పండుగ కాదు. నెలరోజులు నియమంగా జరుపుకునే ముగింపు ఉత్సవం. ఈ నెలరోజులూ ముస్లిముల ఇళ్ళు, వీధులన్నీ సేమియా, షీర్ ఖుర్మా, బగారా, బిరియానీ ఘుమఘుమలతో, అత్తరుపన్నీర్ల పరిమళాలతో, అలయి బలయి చెప్పుకుంటూ..ఉల్లాస పరవళ్ల హడావిడితో అలరారుతుంటాయి. సహెరి, ఇఫ్తార్ సందడితో నిత్య నూతనంగా, కొత్తశోభతో మసీదులన్నీ కిటకిటలాడతాయి. హిందూ ముస్లింల మధ్య ప్రేమామృతాన్ని చిలకరిస్తూ, సేవాభావాన్ని పంచుతుంటాయి. విశ్వాసులందరూ పవిత్రగ్రంథ పారాయణం లో, తరావీ నమాజుల తన్మయత్వంలో ఓలలాడుతూ ఉంటారు.ఇలాంటి అనుభూతులు,ఆనందాలు,ఆహ్లాదాల సమ్మేళనాన్నే'పండుగ' అనడం సమంజసం.

**వివిధ దేశాల్లో...**

మనదేశంలో ముస్లింలు రాత్రి నిద్రపోయి, తెల్లవారి నాలుగు గంటలకు లేచి సహర్ చేస్తారు. గల్ఫ్ దేశాల్లో రాత్రంతా తింటూ తెల్లవారు ఝామున నమాజ్ చదివి, పడుకుంటారు. ఇక దుబాయిలోని ఏకైక హిందూ దేవాలయమైన కృష్ణ మందిరంలో భక్తులకు ప్రసాదాన్ని రంజాన్ నెల్లో ఇఫ్తార్ వేళల తర్వాతే ఇస్తారు. అరబ్బులు గల్ఫ్‌లోని అన్ని మసీదుల్లో రంజాన్ సందర్భంగా పౌష్టికాహారాన్ని నెలరోజులపాటు ఉచితంగా సరఫరా చేస్తారు. బహిరం గంగా తింటూ కనిపిస్తే శిక్ష తప్పదు.ఇక మసీదుల ముందు బిక్షాటన చేసే వారికి కాకుండా ప్రభుత్వం ఆమోదం పొందిన చారిటీలకు మాత్రమే జకాత్ సొమ్మును ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తుంది. అయినప్పటికీ బిచ్చగాళ్ల బెడద విపరీతంగా ఉంటుంది. భారత్, బంగ్లాదేశ్, ఇరాన్, యెమన్ దేశాల నుంచి వికలాంగులైన పేదపిల్లలను ఇక్కడికి తీసుకొచ్చి, వారిచేత బిక్షాటన చేయించడం కొన్ని యాచక ముఠాల ప్రత్యేకత. అందుకే మక్కా, మదీనా పుణ్యక్షేత్రాల్లో ప్రత్యేక వాహనాలలో బిచ్చగాళ్ల నిర్మూలన దళాలు 24 గంటలూ పనిచేస్తాయి. గల్ఫ్ జైళ్లలో మగ్గుతున్న భారతీయుల వివరాలు పేర్కొంటూ ఈ పుణ్య మాసంలో వారికి క్షమాభిక్ష పెట్టి, జైళ్ల నుంచి విడుదల చేయాల్సిందిగా ఇక్కడి రాజులకు భారతీయ దౌత్య కార్యాలయాలు ప్రత్యేక అభ్యర్థనలు చేస్తాయి. ఖురాన్‌ను కంఠస్థం చేసిన ఖైదీలను కూడా శిక్ష తగ్గించి, విడుదల చేస్తారు. స్వదేశానికి వెళ్లడానికి విమానం టిక్కెట్లకు డబ్బు లేకుండా జైళ్లలో మగ్గుతున్న భారతీయులకు మతంతో నిమిత్తం లేకుండా తమ జకాత్ సొమ్ముతో విమాన టిక్కెట్లను అనేకమంది అరబ్బులు అందించడం విశేషం.

**జకాత్.. ఫిత్రా..**

రంజాన్ నెల్లో అత్యధిక దానధర్మాలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత. సంపన్నులు రంజాన్ నెల్లో 'జకాత్' అచరించాలని ఖురాన్ బోధిస్తోంది. ఆస్తిలో నుంచి నిర్ణీత మొత్తాన్ని పేదలకు దానం చేయడాన్ని 'జకాత్' అని అంటారు. దీనిని పేదల ఆర్థిక హక్కుగా పేర్కొంటారు. దీని ప్రకారం ప్రతి ధనికుడు సంవత్సరాంతంలో మిగిలిన తన సంపద నుండి 30 శాతం చొప్పున ధన, వస్తు కానుకలను ఏవైనా నిరుపేదలకు దానంగా ఇస్తారు. పేదవారూ అందరితో పాటు పండుగను జరుపుకోడానికి, సంతోషంలో పాలుపంచుకునేందుకు ఈ 'జకాత్' ఉపయోగపడుతుంది.'జకాత్'తో పాటు 'ఫిత్రా' దానానికి రంజాన్ నెల్లో ఎంతో ప్రాముఖ్యత ఉంది.మూడు పూటల తిండికి, ఒంటినిండా బట్టకు నోచుకోని పేదవారు ఎంతోమంది ఉన్నారు. ఇలాంటి అభాగ్యులకు, పేదవారికి పండుగ సందర్భంలో దానం చేయాలని ఇస్లాం మతం ఉద్బోధిస్తుంది. దీనినే ' ఫిత్రా దానం' అని పిలుస్తారు. ఉపవాస వ్రతాలు విజయవంతంగా ముగిసినందుకు ఖురాన్ పట్ల కృతజ్ఞతగా.. పేదలకు ఈ ఫిత్రా దానం విధిగా అందజేస్తారు. ఈ ఫిత్రా దానంలో 50 గ్రాముల తక్కువ రెండు కిలోల గోధుమలను గానీ, దానికి సమానమైన ఇతర ఆహారధాన్యాలను గానీ, దానికి సమానమైన ధనాన్నిగానీ పంచిపెట్టాలి.ఈ దానం కుటుంబం లోని సభ్యులందరి తరపునా పేదలకు అందజేయాలి.

**ఉపవాసవ్రతం**

ఖురాన్ ప్రకారం రంజాన్ నెల్లో విధిగా ఆచరించాల్సిన నియమం 'ఉపవాసవ్రతం'. ఈ ఉపవాసాన్ని పార్సీ భాషలో 'రోజా' అని అంటారు. సౌమ్ అనీ పిలుస్తారు.

**షవ్వాల్**

ఈ విధంగా రంజాన్ నెలంతా పవిత్ర కార్యక్రమాలతో ముగుస్తూనే 'షవ్వాల్' (నెలవంక) ప్రత్యక్షమవుతుంది. ఈ నెలవంక దర్శనమిస్తేనే ముస్లిం సోదరులు ఉపవాసవ్రతాన్ని విరమిస్తారు.ఆ మరుసటి రోజు 'రంజాన్' ను జరుపుకుంటారు. 'షవ్వాల్' నెల మొదటిరోజున జరుపుకునే రంజాన్ పండుగను 'ఈదుల్ ఫితర్' అని అంటారు.

**ఇఫ్తార్ విందు**

పేద,ధనిక తారతమ్యం లేకుండా.. సహృదయంతో.. సద్భావనతో ఆలింగనం చేసుకుంటారు. దీంతో ద్వేషాలన్నీ సమసి.. ప్రేమపూరిత. సోదర భావం ఇనుమడిస్తుంది. ఈ సందర్భంగా ప్రత్యేకంగా సేమ్యాతో చేసిన ఖీర్ ఒకరి కొకరు తినిపించుకొంటారు. ముస్లింలే కాక ముస్లిమేతర సోదరులూ కలిసి శుభాకాంక్షలు చెప్పుకుంటారు. మానవుల మధ్య నెలకొన్న మత వైషమ్యాలు తొలగి, అందరిలోనూ చైతన్యాన్ని కలిగించి,ఐక్యంగా ముందుకు సాగే ధైర్యాన్నిస్తుంది.

**శాంతి.. సహనానికి ప్రతీక**

నెల రోజులు కఠోర ఉపవాస దీక్షల అనంతరం చేసుకునే పండుగ ఈద్-ఉల్-ఫిత్' (రంజాన్). శాంతి, సహనానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తోంది. మానవులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా, వ్యక్తిగతంగా, సామూహికంగా ఏదైనా మేలు జరిగినప్పుడు.. వారి అంతరంగాల్లోంచి ఆనందం వెల్లడవుతుంది.ఇది చాలా సహజమైన విషయం.అలాంటి మానవ సహజ భావోద్రేక ప్రత్యక్ష ప్రతిస్పందనల ప్రతిరూపమే పండుగలు, పబ్బాలు. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా ముస్లిములు జరుపుకునే 'ఈదుల్ ఫిత్ర్' పర్వదినం కూడా అలాంటి భావోద్రేకాలు, ఆనంద తరంగాల ప్రతిస్పందనల ప్రత్యక్ష ప్రతిరూపమే ఈ పండుగ.పండుగకు ప్రత్యేకంగా తయారుచేసిన తీపి వంటకాలను తమ హిందూ ముస్లిం, క్రైస్తవ, సిక్కు సోదరులందరికీ రుచి చూపించి, తమ ఆనందాన్ని వారితో పంచుకుంటారు. 'ఈద్ ముబారక్ 'అంటూ పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటారు.'ఈదుల్ ఫిత్ర్' పండుగ మానవుల్లో అత్యున్నత మానవీయ విలువలను,పరస్పర ప్రేమానురాగాలను పెంపొందిస్తుంది. పరోపకార గుణాన్ని, సహనం, త్యాగం, కరుణ, సానుభూతి భావాలను ప్రోది చేసి, సమాజంలో సమానత్వం, సోదరభావం, సామరస్య వాతావరణాన్ని సృజిస్తుంది. కనుక రంజాన్ స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలి. నెలరోజుల శిక్షణ ప్రభావంభావిజీవితంలో ప్రతిఫలించాలి. యావత్ ప్రపంచం సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుందాం.

**ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్**

**జిల్లా అధ్యక్షులు మజ్లిస్ తహఫ్ఫుజ్ ఖత్మే నబువ్వత్ రిలీజియస్ ట్రస్టు**

**కరీంనగర్.. ప్రిన్సిపాల్ మదర్సా హిఫ్జుల్ ఖురాన్ రేకుర్తి కరీంనగర్**

## దాహార్తి తీర్చడం మహా పుణ్యం

**-అంతర్గం తాసిల్దార్ తూము రవీందర్ పటేల్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 28 :** వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడం మహా పుణ్యమని అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ అన్నారు.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలోని అంతర్గాం తాసిల్దార్ కార్యాలయంలో, టి టి ఎస్ అంతర్గం ప్రధాన చౌరస్తా వద్ద చలివేంద్రాన్ని అంతర్గాం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు, అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు రవీందర్ పటేల్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గం తాసిల్దార్ తూమురవీందర్ పటేల్ మాట్లాడుతూ వేసవికాలం దృష్టిలో పెట్టుకొని ఆఫీసుకు వచ్చే ప్రజలకు ,వివిధ గ్రామాలకు వెళ్లే ప్రజలకు ప్రధాన రహదారి పక్క గల టి టి ఎస్ అంతర్గాం బస్టాండ్ వద్ద నీటి కొరత లేకుండా చల్లటి నీటిని అందుబాటులో ఉంచే విధంగా అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అంతర్గం తాసిల్దార్, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ కలాం ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు తుమ్ రవీందర్ పటేల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ కలాం ట్రస్ట్ చైర్మన్ ఆంగోత్ రవినాయక్, ఉపాధ్యక్షులు గరిమెళ్ళ సాయికిరణ్, ఆర్గనైజర్ సెక్రెటరీ కోలా ప్రణీత్ గౌడ్, అంతర్గాం డిప్యూటీ తాసిల్దార్ సతీష్ రావు, గిరిధవార్లు శ్రీమన్, రమేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పనగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఈద్గా పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్





**చురకలు ప్రతినిధి, మెట్ పల్లి మార్చ్ 28 :** ఈరోజు మున్సిపల్ కమిషనర్ టి మోహన్ వెంకట్రావుపేట్ ఈద్గా మైదానంలో జరుగుతున్నటువంటి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు కమిషనర్ మాట్లాడుతూ సోమవారం ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా ముందస్తుగా ఈద్గా మైదానంలో పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని రంజాన్ పండుగ రోజు వచ్చే భక్తులను ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ పాల్గొన్నారు

# నకిలీ పట్టాలతో మాయ..

**చురకలు విలేకరి,ముస్తాబాద్,మార్చి 28 :** ముస్తాబాద్ మండలం ఇందిరమ్మ కాలనీలోని స్థలాలపై కొందరు కన్నేశారు.ఒకే స్థలానికి నకిలీ పట్టాలు సృష్టించి నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారు.ప్రభుత్వం ఇచ్చిన స్థలాలపై ఇతరులు పెత్తనం చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఇల్లు నిర్మించుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులు సుమారు 35 శాతానికి మించి లేకపోవడం విచిత్రం.కొందరు లబ్ధిదారులు ఇల్లు నిర్మించుకొని అద్దెక్కించుకుంటున్నారనే వాదన వినిపిస్తుంది.

**అలా రూపొందించే..అలా రూపొందించే..**

ముస్తాబాద్ మండలం ఇందిరమ్మ కాలనీలో అర్హులైన 190 మందికి 120 గజాల చొప్పున గతంలో ప్రభుత్వం పట్టాలిచ్చింది. కాలక్రమేనా చాలామంది లబ్ధిదారులు నివాసాలు నిర్మించక పోవడంతో ఖాళీగా ఉన్న స్థలాలపై అక్రమార్కులు కన్నేశారు. తహసిల్దార్ కార్యాలయంలో గతంలో పనిచేసిన ఓ తహసిల్దార్ నకిలీ పట్టాల తయారీకి తెరలేపారు అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.లబ్ధిదారులకు ఇచ్చిన పట్టాల తరహా అవే నంబర్లు,, స్టాంపుల ఫోర్జరీ సంతకాలతో నకిలీవి సృష్టించారని వాదనలు వినిపిస్తున్నాయి. కాలనీలో నిర్మించుకున్న ఇల్లు అసలు పట్టాదారులదెనా అని విచారణ చేసి వదిలేశారని లబ్ధి దారులు ఆవేదన వ్యక్తం చేసారు. కాలనీలో జరిగిన నకిలీ పట్టాల వ్యవహారంపై ఇటీవల సంబంధిత కలెక్టరేట్ ఆఫీసులో, తహసిల్దార్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయగా వాటి చర్యలు కాగితాలకే పరిమితమైందని, వాటిపై చర్యలు ఉంటాయో లేదో అని గ్రామ ప్రజలు ఆందొాలన చెందుతున్నారు.

**క్షేత్రస్థాయిలో పరిస్థితి ఇలా ఉంటే..**





తయారు చేసిన నకిలీ పట్టాలను అస్త్రాలుగా ఉపయోగిస్తూ, కాలనీలో ఖాళీ స్థలాలను లక్ష్యంగా పెట్టుకొని ఆక్రమిస్తున్నారు. నిజమైన లబ్ధిదారులను సైతం నకిలీ పట్టాలతో భయపెట్టి కాలనీలోకి అడుగుపెట్టకుండా భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. స్థలానికి 5 లక్షలకు పైగా ధర నిర్ణయించి అమ్మకాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

# పేద మహిళ కుటుంబాలకు రేషన్ కిట్లు పంపిణీ





**చురకలు విలేఖరి,హుజురాబాద్, మార్చి, 28 :** హుజురాబాద్ జమ్మికుంట మండలాలకు చెందిన జమా తే ఉలేమ అసోసియేషన్ అధ్యక్షులు మిర్జా ఇమ్రాన్ బ్రేక్ మహమ్మద్ షాకీర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుజురాబాద్ జామే మసీద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మహమ్మద్ షాకీర్ మాట్లాడుతూ రంజాన్ ఉపవాసం నెలలో మా యొక్క జమా తే ఉలేమా ఆధ్వర్యంలో ఈరోజు హుజరాబాద్ సిటీ ఫంక్షన్ హాల్లో ఇంతమంది నిరుపేద ముస్లిం మహిళలకు రేషన్ కిట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టటం చాలా సంతోషంగా ఉందని అన్నారు హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ హుజరాబాద్ పట్టణంలో మరియు జమ్మికుంట పట్టణంలో నిరుపేద ముస్లిం మహిళ కుటుంబాలకు వారిని దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా ఉన్న ముస్లిం సోదరులు చేస్తున్న సహాయం వలన ఈరోజు 100 మంది మహిళలకు రంజాన్ నెలలో పండుగ ఈదుల్ ఫితర్ జరుపుకోవడానికి వారికి అవసరం ఉన్న నిత్య అవసరాలు బియ్యం సేమియా మంచి నూనె రెండు రకాల పప్పులు ఉప్పు అల్లం ఎల్లిగడ్డ ఉల్లిగడ్డ పసుపు చక్కర అన్ని రకాల నిత్యవస్తులు అప్పగించటం ఎంతో సంతోషంగా ఉందని వారు కూడా తీసుకోవడానికి వచ్చిన మహిళలు కూడా ఎంతో సంతోషపడుతూ ఒక్కొక్కరు ఒక కిట్టు వారి కుటుంబానికి అందజేసినప్పుడు ప్రతి ఒక్కరి ముఖంలో సంతోషం కనబడ్డది మేము కూడా ఈ యొక్క రంజాన్ పండుగ మా కుటుంబ సభ్యులకు జరుపుకోవడానికి మీరు అందించిన నిత్య అవసరాలు వస్తువులను తీసుకున్న వారందరూ మాకు ఈ సహాయం చేసిన వారి అందరికీ అల్లా తాళ మంచిగా వారి కుటుంబాలను ఉంచాలని వారందరూ ప్రార్థించినారు జమాతే ఉలేమా ప్రతి ఒక్క మంచి కార్యక్రమం గతంలో ఏడు సంవత్సరాల నుండి నిరుపేద వృద్ధులు ముస్లిం మహిళలకు ప్రతినెల ఐదు నుండి 1000 రూపాయలు చొప్పున పెన్షన్ ఇవ్వటం జరిగింది మరియు అప్పటినుండి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం బక్రీద్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి చెందినవారికి మటన్ కూడా సరఫరా చేయటం జరుగుతుంది ఆ యొక్క కార్యక్రమం తో పాటు ఈరోజు రంజాన్ నెలలో ఉపవాసం ఉంటున్న పేద కుటుంబాలకు చెందిన మహిళ ముస్లిం వారికి రేషన్ కిట్లను పంపిణీ చేయడం చాలా సంతోషమని ఇక ముందు కూడా జమాతే ఉలేమా ఈ కార్యక్రమం చేసిన కూడా హుజురాబాద్ నియోజకవర్గం లో ఉన్న ముస్లిం సోదరులు అన్ని రకాలుగా మీకు సహాయ సహకారాలు అందించడానికి ముందుకు వస్తారని ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు హుజురాబాద్ జమ్మికుంట జమా తే ఉలేమ అధ్యక్షులు మిర్జా ఇమ్రాన్ బిగ్ మాట్లాడుతూ మేము మా సంఘము ఆధ్వర్యంలో ఎప్పుడూ కూడా ఈ కార్యక్రమం చేపట్టిన కూడా ప్రతి ఒక్క ముస్లిం సోదరుడు మాకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏక్ మినార్ మస్జిద్ అధ్యక్షుడు మొహమ్మద్ జలాలుద్దీన్ అక్బర్ మక్కా మసీద్ అధ్యక్షులు సయ్యద్ అజీమ్ మజ్జిదే బషీర్ అధ్యక్షులు షేక్ ఫయాజ్ మున్సిపల్ మాజీ కో ఆప్షన్ నెంబర్ మహమ్మద్ అబ్దుల్ గఫార్ మహమ్మద్ హుస్సేన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముస్లింల పవిత్ర మాసం రంజాన్

**-కాంగ్రెస్ నేత దుద్దిళ్ల శీను బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 28 :** ముస్లింల పవిత్ర మాసం రంజాన్ అని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ నేత అన్నారు. శుక్రవారం రామగిరి మండల కేంద్రంలోనీ సెంటీనరీ కాలనీ మస్జీద్ సమీపంలో మంథని నియోజవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్,మాజీ ఎంపీటీసీ ముస్త్యల శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ నాయకులు మోత్కూరి అవినాష్ గౌడ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు వేడుకలలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు గౌరవ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరులు దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ చేశారు. అనంతరం మౌలాన అలీ చే సర్వ మానావవళి శాంతి, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రత్యేక దువా నిర్వహించగా,శ్రీ దుద్దిళ్ళ శ్రీను బాబు భక్తిపూర్వకంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా దుద్దిళ్ల శ్రీను బాబు మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని కులమాతాలకు అతీతంగా సమాజంలోని అందరూ ప్రేమ, సౌహార్దంతో కలిసివుండాలని ఆకాంక్షించారు.లిఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాజీ సర్పంచ్ మంజూర్ తోట చంద్రయ్య అజీమ్ ఖాన్ మరియు రామగిరి మండల ముస్లిం సోదరులు, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ రోజా సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 28 :**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జమామజీద్,మహ మ్మదీయ మసీదులలో ముస్లింలకు రంజాన్ రోజా సందర్భంగా శుక్రవారం ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ తమతో పాటు రాష్ట్రంలోని ప్రజానీకం అందరినీ అల్లా చల్లంగా చూడాలని ఇమామ్లు లు ముస్లింలు శుక్రవారం సాయంత్రము రంజాన్ రోజా సందర్భంగా నమాజ్ చేశారు.అనంతరం ఉపవాస దీక్ష విరమింపజేసి ఇఫ్తార్ విందు ఇచ్చి అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు రంజాన్ రోజా శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ సదర్ జహంగీర్ అయుబ్,కమిటీ ప్రతినిధులు గౌస్ బాయ్ హసన్ బాయ్,డాక్టర్ హైమద్ , అక్బర్ షరీఫ్ ,సాదుల్లా, అజ్జు బాయ్, అఫ్జల్ అజీబాబా,షాదుల్,తాజ్, రజాక్, రఫీక్ ఇలియాస్ బాబా తదితరులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిళ్ళ లింగం గౌడు, బండారి బాల్రెడ్డి, నంది కిషన్, మేగీ నరసయ్య, గుర్రపు రాములు, గంట అంజా గౌడు, గంట వెంకటేష్ గౌడ్,శంకర్ పుల్లయ్య గారి తిరుపతి గౌడు గంట దేవా గౌడ్, నూకల మల్లేశం యాదవ్, కుర్మ మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొని రంజాన్ రోజా శుభాకాంక్షలు తెలిపారు.

## సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు

**-ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయి**

**-మాజీ జెడ్పిటిసి అందే స్వామి**



**చురకలు విలేఖరి చిగురుమామిడి మార్చి 28 :** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయంది... గంగా జమున తెహజీబ్ కు ప్రతిరూపంగా మారుతాయని మాజీ జెడ్పిటిసి అందే స్వామి అన్నారు. శుక్రవారం రోజున సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఇందుర్తి మజీద్ లో ఇఫ్తార్ విందు నిర్వహించారు ఉపవాస దీక్షలు పాటించే ముస్లిం సోదరులకు ఖర్జుర ప%శీ%డ్లు, డ్రైఫ్రూట్స్ స్వీట్ జ్యూస్ ఏర్పాటు చేసి రోజను విరమింపజేశారు. ఈసందర్భంగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ గాదే రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని, హిందూ ముస్లిం ఐక్యతకు మారుపేరుగా నిలుస్తాయన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ మెప్పు కోసం నెల రోజుల పాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, నెల రోజులు ఖురాన్ పారాయణం, తరావీహ్ నమాజ్ క్రమం తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. మనిషి జీవితంలో సంపాదన, డబ్బు కంటే ఆధ్యాత్మిక చింతనే ముఖ్యమన్నారు. ఏడాదిలో 11 నెలలు తమ కోసం, ఒక నెల రమాజన్ మాసం మొత్తం అల్లాహ్ కోసం కేటాయించి, చిన్న తప్పు చేయకుండా, చెడుకు దూరంగా ఉండి పవిత్రమైన ఉపవాస దీక్షలు పాటించడం అంటే ఏకేశ్వరుడైన అల్లాహ్ కరుణా కటాక్షములు పొందడమేనన్నారు. అనంతరం గ్రామంలోని ముస్లిం మత పెద్దలతో కలసి ఇస్తార్ విందులో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి ఉస్మాన్ నాయకులు కూన లెనిన్ అందే చిన స్వామి బందెల శ్రీనివాసు ముస్లిం మత గురువులు తదితరులు పాల్గొన్నారు.

## మోర్ సూపర్ మార్కెట్ ద్వారా ఉపాధి కల్పిస్తున్నాం

**-రీజనల్ మేనేజర్ కరణ్**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 28 :** తెలంగాణలో మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలంగాణ ఏరియా రీజినల్ మేనేజర్ కరణ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం మోర్ 79వ బ్రాంచిని ఎస్ ఎఫ్ టి ప్లీజ్ పెద్ద పెల్లిలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మోర్ సూపర్ మార్కెట్ ద్వారా నాణ్యమైన ప్రతి ఒక్క వస్తువును అందజేయడం జరుగుతుందని మళ్లీ చాలా గృహ ఉపయోగకర వస్తువుల్లో నిత్యావసర వస్తువుల్లో రాయితీ డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ నల్లగొండ సందీప్ మాట్లాడుతూ ప్రజలకు కష్టమర్లకు మరింత చేరువయేందుకే పెద్దపల్లిలో మోర్ సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మల్యాల రమేష్ గౌడ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## సినీ ఫక్కీలో నగదు అపహరణ

**చురకలు ప్రతినిధి, కోరుట్ల, మార్చి 28 :** కోరుట్లలోని కార్గిల్ చౌక్ ఎస్బిఐ బ్యాంక్ వద్ద శుక్రవారం ఒక వ్యక్తిని దృష్టి మరలించి అతని బండిలో ఉన్న నగదును అపహరించుకుని పారిపోయారని శుక్రవారం కోరుట్ల పోలీసులు మీడియాకు వెల్లడించారు. అనుమానితులకు సంబంధించిన సీసీ కెమెరాల ఫుటేజ్ ఫోటోలను కోరుట్ల పోలీసులు విడుదల చేశారు.ఈ అనుమానిత వ్యక్తులను గుర్తించినట్లయితే కోరుట్ల ఎస్ఐ 8712656790 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం అందించిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచబడుతుందని వారు పేర్కొన్నారు.

